రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జటావత్ రవినాయక్

పెద్దవూర/మర్రిగూడ/మునుగోడు, జనవరి 27: నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పెద్దవూర మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, మర్రిగూడ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, మునుగోడు మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం పిలుపునిచ్చారు. సోమవారం ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో వారు మాట్లాడారు. ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నందున నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రమావత్ శ్రీకర్‌నాయక్, రమావత్ హరినాయక్, జిల్లా కొండలు, సీహెచ్. శంకర్, జటావత్ రాజశేఖర్, అశోక్ నాయక్, తరి వెంకన్న, మంజినాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తున్న ప్రభుత్వం : మాజీ జడ్పీటీసీ బలరాములు

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ బలరాములు

కట్టంగూర్, జనవరి : రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని, అందుకు నిరసనగా మంగళవారం నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు మహాధర్నాకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు పిలుపునిచ్చారు. సోమవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. మళ్లీ రైతుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ పోరాడుతున్నదని పేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, నాయకులు పెద్ది బాలనర్సయ్య, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, పోగుల నర్సింహా, మనోహర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నైజం

- బీఆర్ఎస్ నాయకుడు ప్రసన్నరాజు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ప్రసన్నరాజు

కట్టంగూర్, జనవరి 27 : ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. సోమవారం కట్టంగూర్‌లో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలు ప్రజల ఆర్తనాదాలతో రణరంగాన్ని తలపించాయన్నారు. నల్లగొండలో నిర్వహించే రైతు మహాధర్నాలో నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూకసైదులు, నాయకులు పాల్గొన్నారు.

ఆస్తి కోసం కన్న కొడుకు కొట్టి చంపుతుండు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వెంకటాద్రిపాలెం మహిళ

సత్తమ్మ

నల్లగొండ, జనవరి 27: డబ్బులు ఇవ్వమని, ఆస్తి రాసివ్వమంటూ తన కొడుకు తనను కొట్టి చంపుతుండని, అధికారులు ఆశ్రయం కల్పించాలని కోరుతూ తిప్పర్తి మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన తేల్ల సత్తమ్మ సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి విన్నవించింది. తనకున్న నాలుగెకరాల్లో ఎకరం కూతురుకు ఇచ్చానని, మిగిలిన భూమి కొడుకుకు ఇవ్వడానికి సిద్ధమేనని తెలిపింది. అయితే కొడుకు తనను వ్యవసాయం చేయనివ్వడం లేదని, బావి వద్ద స్టార్టర్లు తీసేస్తున్నాడని, ఇంట్లో తన బట్టలు, సామగ్రి తగులబెట్టాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన కొడుకు నుంచి తనను కాపాడాలని ఆమె కోరింది. దీనికి స్పందించిన కలెక్టర్ ఆమెకు తాత్కాలికంగా ఏదైనా హోమ్‌లో ఆశ్రయం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

మాట్లాడుతున్న దస్రూనాయక్

కొండమల్లేపల్లి, జనవరి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి విఫలమైందని, కేవలం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో రాష్ట్ర రైతాంగానికి కుచ్చుటోపి పెడుతుందని విమర్శించారు. ఆంక్షలు సర్వేలు లేకుండా ఎకరానికి రూ.7500 చొప్పున ప్రతి ఆరు నెలలకు ఒక సారి రైతుకు పెట్టుబడి సాయం అందించాలని, గతేడాది నుంచి ఎగ్గొట్టిన రైతు భరోసా డబ్బులను కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో మంగళవారం నిర్వహించనున్న రైతు మహాధర్నాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు రమావత్ తుల సీరామ్ నాయక్, నాయకులు పంగ లాలయ్య, ఇస్లావత్ గోవింద్‌నాయక్ ఉన్నారు.

ఎల్లమ్మ గుడి వద్ద బోరు మోటారు ఏర్పాటు

చిట్యాల, జనవరి 27 : చిట్యాలలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద చిట్యాలకు చెందిన ఇమ్మడి వెంకన్నకళమ్మ దంపతులు రూ.50వేలతో బోరు, మోటర్‌ను ఏర్పాటు చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ సిలువేరు మౌనికాశేఖర్ వారిని అభినందించారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామగిరి, జనవరి 27: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రూనాయక్‌తో కలిసి మాట్లాడారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 22 వరకు ప్రాక్టికల్, మార్చి 5 నుంచి 25 వరకు థియరీ పరీక్షలు ఉంటాయన్నారు. ప్రాక్టికల్ పరీక్షల సమయంలో ప్రతి ల్యాబ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తప్పులు జరిగితే కళాశాలపై చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్ష కేంద్రాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు త్రిపాఠి మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పాత భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తే అవి కూలిపోయి పిల్లకు ప్రమాదం జరిగే అస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాల్లోకి మార్చాలని సూచించారు. రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వర్‌రావు, హాసింగ్ పీడీ రాజ్‌కుమార్, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణాలకు ప్రతి పాదనలు పంపాలి

నల్లగొండ సిటీ : జిల్లాలో పాతబడిన అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఇలా కోటేశ్వర్‌రావు, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్డీఓ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

వీడియో జర్నలిస్టుకు ఆర్థిక సాయం

నీలగిరి, జనవరి 27 : అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కేంద్రానికి చెందిన వీడియో జర్నలిస్టు రవికి సోమవారం నల్లగొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు యర్రెర్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చినా నల్లగొండ ప్రెస్‌క్లబ్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు వరంకాంతం కిరణ్‌రెడ్డి, మహ్మద్ సయ్యద్, నగరా భాస్కర్, సోమ చంద్రశేఖర్, వెంకన్న, రాజు, శ్రీను, కనకాచారి, డీవీ యాదవ్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

31న విద్యార్థులకు శిక్షణ :డీఈఓ

రామగిరి, జనవరి 27: పర్యావరణ హితమైన సబ్బుల తయారీపై జిల్లాలో ఎంపిక చేసిన విద్యార్థులకు ఈ నెల 31న నల్లగొండ డైట్‌లో నిపుణులతో శిక్షణ అందిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంలకు జరిగే కార్యక్రమంలో ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులు హాజరు కావాలని కోరారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని సంప్రదించాలని కోరారు.

మోచీ సంఘం అధ్యక్షుడిగా జగన్

జగన్

చిట్యాల, జనవరి 27 : మోచీ కుల సంఘం, ఫుట్‌వేర్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని సోమవారం చిట్యాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సమగర మోచీ కుల సంఘం అధ్యక్షుడిగా మాస జగన్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల నవీన్‌కుమార్, కోశాధికారిగా చంద్రగిరి శివమదన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తుంగతుర్తి వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రగిరి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మాస సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస శ్రీనివాసు, జిల్లా అధ్యక్షుడు మాస రమేశ్, దొంతుల జంగయ్య, కానుకుర్తి వెంకటయ్య పాల్గొన్నారు.

రైతులను మళ్లీ మోసం చేసిన రేవంత్‌రెడ్డి

- ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ

మర్రిగూడ, జనవరి 27: రైతుభరోసా సాయాన్ని రైతులందరి ఖాతాల్లో వేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి కేవలం మండలంలో ఒక గ్రామానికి చెందిన రైతులకు మాత్రమే అందిస్తూ వారిని మరోసారి మోసం చేశారని శివన్నగూడెం ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నర్సింహ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.7500 ఇస్తానన్న రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ఇస్తానని ఒప్పుకున్న రూ.6వేలు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. రుణ మాఫీ ఎక్కడా సరిగా అమలు కాలేదని, రైతుబీమా అందడం లేదని, ఇప్పుడు రైతు భరోసా కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే రైతులందరికీ రైతుభరోసా అందించాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్తులో ఏఐకి అధిక ప్రాధాన్యత

రామగిరి, జనవరి 27: ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)కి భవిష్యత్తులో అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎంజీయూ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్. సుధారాణి అన్నారు. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో సోమవారం డిగ్రీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు 'ఇంట్రడక్షన్ టూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఆర్డీఓ

మునుగోడు, జనవరి 27 : మండల కేంద్రలోని ప్రభుత్వ భూములను చండూరు ఆర్డీఓ శ్రీదేవి సోమవారం పరిశీలించారు. 78 సర్వే నంబరులోని భూమిని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ఎంత కబ్జాకు గురైందనే విషయమై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట తాసీల్దార్ నరేందర్, డీటీ నరేశ్ ఉన్నారు.

గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందిస్తాం

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి,జనవరి 27: మిషన్ పరివర్తన్, యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలోని యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో క్రీడలపై రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3 నుంచి16 వరకు మండలం నుంచి జిల్లా స్థాయి వరకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి 9 వరకు మండల కేంద్రాల్లో, 10 నుంచి 16 వరకు డివిజన్, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ బహుమతిగా 15 వేలు, తృతీయ బహుమతిగా రూ. 10వేలు అందిస్తామన్నారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ రమేశ్, నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు శివరామ్‌రెడ్డి, రాజశేఖర్‌రాజు, టూటౌన్ సీఐ రాఘవరావు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఎస్పీ పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 40 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్

మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), జనవరి 27 : దేవరకొండ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం ఆదివారంతో ముగియడంతో సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసిన చైర్మన్, కౌన్సిలర్లను ఆయన అభినందించారు. పదవీ కాలం ముగిసినా అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కౌన్సిలర్లు, కమిషనర్ సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

యాదవ సంఘం దేవరకొండ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్

చందంపేట(దేవరకొండ), జనవరి 27 : దేవరకొండ యాదవసంఘం అధ్యక్షుడిగా నల్లగాసు విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నక్క వెంకటేశ్, జాన్‌యాదవ్, ఉమామహేశ్, నేతాళ్ల వెంకటేశ్‌యాదవ్, నరసింహ, శ్రీశైలం, రాములు, యాదయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే

నకిరేకల్ : జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

నకిరేకల్/నార్కట్‌పల్లి, జనవరి 27 : ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎలక్ట్రీషియన్ డేను నకిరేకల్, నార్కట్‌పల్లి పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. సంఘం జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కొండ శేఖర్, ఉపాధ్యక్షుడు కర్నాటి నగేశ్, గౌరవాధ్యక్షుడు అంజయ్య, కోశాధికారి గాదె మహేశ్, కార్యదర్శి కేశబోయిన రాములు, షేక్ వాజిద్, నార్కట్‌పల్లిలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బోడ వెంకన్న, అధ్యక్షుడు బెల్లి దశరథ, నాయకులు మర్రి యాదగిరి, కనకారావు, కొప్పుల అంజన్, రవి, రఘు, అజయ్ పాల్గొన్నారు.

కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ : సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటాచారి, మహేంద్రాచారి

నకిరేకల్, జనవరి 27 : నకిరేకల్ కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం స్థానిక విశ్వకర్మ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా దిగోజు వెంకటాచారి, కోశాధికారిగా పగిడోజు మహేంద్రాచారి, ఉపాధ్యక్షుడిగా తాడోజు నాగార్జునాచారి, కార్యదర్శిగా గడగోజు విశ్వజ్ఞాచారి, సహాయ కార్యదర్శిగా తుంగతుర్తి నర్సింహాచారి, గౌరవాధ్యక్షుడిగా తాటికొండ లక్ష్మయ్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా చౌదోజు వెంకటేశ్వర్లు, తాటికొండ సత్యనారాయణ వ్యవహరించారు.

సాగర్‌డ్యామ్ వర్క్ చార్జుడ్ ఎంప్లాయీస్ కార్యవర్గం ఎన్నిక

అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. రాజా, శంకరయ్య

నందికొండ, జనవరి 27 : నాగార్జునసాగర్ డ్యాం వర్క్‌చార్జుడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఎన్నెస్పీడబ్ల్యూసీఈఏ)కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.రాజా, కార్యదర్శిగా శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రసాద్‌రావు, నర్సింహారావు, రవి, చంద్రకళ, నూర్జహాన్, కృష్ణకుమారి, హజ్మతుల్లా, సత్యనారాయణ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌ను సందర్శించిన నాగ్‌పూర్ బౌద్ధులు

బుద్ధడి పాదాలకు పుష్పాంజలి ఘటిస్తున్న నాగ్‌పూర్ బౌద్ధ భిక్షువులు

నందికొండ, జనవరి 27 : నాగార్జునసాగర్‌ను నాగ్‌పూర్‌కు చెందిన బౌద్ధులు సోమవారం సందర్శించారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడ ఉన్న మహాస్థూపం, సింహాల విహారాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనంలోని బుద్ధడి పాదాలకు పుష్పాంజలి ఘటించారు. బుద్ధచరిత వనం, స్థూప వనం, మహాస్థూపం, ధ్యానమందిరాన్ని సందర్శించారు. టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ, బుద్ధవనం విశేషాలను వివరించారు.

వీసీని తొలగించాలని ఎంజీయూలో విద్యార్థుల ఆందోళన

ఆందోళన చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి

రామగిరి, జనవరి 27: మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ వర్సిటీ కళాశాలకు చెందిన విద్యార్థులు సోమవారం తరగతులు బంద్ చేసి వీసీ చాంబర్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎంజీయూలో వీసీ నియంతృత్వ నిర్ణయాలు చేయడం వల్ల తమ జీవితాలు ఆగమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు తమ సమస్యలను విన్నమించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో అధ్యాపకుల కొరత కారణంగా పాఠ్యాంశాలు పూర్తి కాలేదన్నారు. ఈ నెల 30 నుంచి జరిగే పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని కోరితే కేవలం వారం రోజులు వాయిదా వేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. బేషరతుగా విద్యార్థులందరినీ పరీక్షలకు అనుమతించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. వీసీ అందుబాటులో లేరని, విషయం తెలిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అయినా విద్యార్థులు వినకుండా మూడు గంటలకుపైగా ఆందోళన కొనసాగించారు. రిజిస్ట్రార్ వారికి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 27: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఎంఈఓ బాలూనాయక్, సంఘం నాయకులు బాణావత్ సైదులునాయక్, మూడ్ తిరుపతినాయక్, వెంకట్రామ్‌నాయక్, విద్యాచందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకుడు స్కైలాబ్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ



జమీల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), జనవరి 27 : దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మహ్మద్ జమీల్ కుమారుడు మహ్మద్ అజీమ్ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ 11వ వార్డులోని వారి ఇంటికి వెళ్లి అజీమ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గాజుల ఆంజనేయులు, వీరమోని అంజిగౌడ్, జానిబాబా, వాజిద్, బొడ్డుపల్లి కృష్ణ, అఫ్రోజ్, బాబా, నజీర్ ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఏఎస్పీ మౌనిక

మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

కొండమల్లేపల్లి, జనవరి 27 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వాహనాలను అతివేగంగా నడపడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహన దారులు తమ ప్రాణాలే కాకుండా తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను దృష్టిలోఉంచుకొని వాహనాలను నడపాలని సూచించారు. మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్ల